నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
గురువారం
24 । మే 2025

# యోగ నిత్య జీవితంలో భాగం కావాలి



**అనంతపురం మే 23 నవభూమి** అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21 ,2025 .)కార్యక్రమంలో భాగంగా "యోగాంధ్ర " మాసోత్సవం (21/5/2025 నుండి 21/6/2025)కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు అనంతపురం నందు నీలం సంజీవరెడ్డి స్టేడియం నందు యోగ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగాజిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి , యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా .ఈ. బి దేవి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్త్రావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందని అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఒక గంట పాటు యోగ చేసుకోవాలని దీని వలన మానసిక , శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైయినింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి ,డి ఎస్ పి వాసుదేవ్ , ఆర్ ఐ వేణుగోపాల్ , ఇతర పోలీస్ సిబ్బంది , వాకర్స్, ఆయుష్ జిల్లా అధికారి లాల్యా నాయక్, డా రామ్ కుమార్ , డా నారాయణస్వామి ,సర్వశిక్ష ఎపి సి శైలజ ,డి పి ఆర్ ఓ గురుస్వామి ,యోగ మాస్టర్లు గురురాజరావు , రాజారెడ్డి , నరసింహారెడ్డి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్.. పేదల సేవలో ప్రతి శుక్రవారం




**కర్లపాలెం, మే 23 (నవభూమి)** కర్లపాలెంలోని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని ఫౌండేషన్ అధ్యక్షులు, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎం.వి. రాజుపాలెంలోని ముగ్గురు నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాషా మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం కూడా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాజి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు బాషా, పఠాన్ ఖాజా మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**మాజీ మంత్రి పల్లె**

**పుట్టపర్తిలో మహనాడు ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప**



**అనంతపురం మే 23 నవభూమి** పుట్టపర్తి మండలం మామల కుంట క్రాస్ వద్ద ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప, ఇతర టీడీపీ నాయకులు శుక్రవారం మహానాడు నిర్వహించే ప్రాంగణాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహనాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు , మహానాడుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉన్నందున వారికి భోజన సదుపాయంలో ఎలాంటి లోటుపాటలు రాకుండా చూడాలని మాజీ మంత్రి పల్లె సూచించారు,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అద్యక్షులు అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆది నారాయణ, పుట్టపర్తి మండల కన్వీనర్లు బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ , సుబ్రి స్వామి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రామారావు, లక్ష్మీపతి , గాయత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, జిల్లా టిడిపి నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యతో ఆర్థిక స్వాతంత్రం

**ఆత్మకూరు నవభూమి మే 23** క్రమశిక్షణతో మంచి విద్య నేర్చుకుంటే జీవితంలో సమానత్వంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేశారు. కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు ఉన్నత విద్య నైపుణ్యాలు కెరీర్ మార్గదర్శకం పై అవగాహన కార్యక్రమం సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య యొక్క విశిష్టత గురించి సమాజంలో విద్యకున్న విలువల గురించి తెలియజేశారు. విద్యతోనే పేదరికం నుంచి విముక్తి పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా కిషోర్ బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి సావిత్రి సుశీలమ్మ షకీరా బేగం ఇందిరా, కృష్ణకుమారి పాల్గొన్నారు.



# కడప మేయర్ పరిస్థితే అనంత మేయర్‌కు తప్పదు

- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు
- డమ్మీ మేయర్, మాజీ ఎమ్మెల్యేలు 9కోట్ల అవినీతి
- 2.05కోట్ల విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ప్రారంభం
- పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా





**అనంతపురం మే 23 నవభూమి** కడప మేయర్ తరహాలో అనంతపురం మేయర్ అవినీతి కూడా త్వరలో బయటపడుతుందని ఆయనపై కూడా చర్యలు తప్పవని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెచ్చరించారు. నగరపాలక సంస్థలో స్వచ్ఛ వాహనాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెండు కోట్ల 5 లక్షల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి తో పాటు కలసి ఆయన ప్రారంభించారు. ఎస్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత ఐదేళ్లలో నగరపాలక సంస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని కేవలం 11 నెలల్లోనే దీనిని గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. డంపింగ్ యార్డ్ లో మేయర్ వసీంతో పాటు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 22 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఇందులో 9కోట్ల రూపాయల వరకు నిరూపితమైందని.. త్వరలోనే రిపోర్టు రానుందన్నారు. కడప మేయర్ చేసిన 36లక్షల అవినీతికే పదవి కోల్పోయారన్నారు. ఇక్కడ డమ్మీ మేయర్ మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై కూడా చర్యలు తప్పవన్నారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. చిన్న రైడ్ కూడా నిర్వహించకపోవడం వలన అడిగే వారు లేకుండా పోయారన్నారు. అందుకే ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు తొండ పునాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసేలా

# ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి



**అనంతపురం, మే 23 నవభూమి** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అధికారులు ప్రోత్సహించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చూడాలని ఆదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీలో 21 యూనిట్లకుగాను 62 లక్షల 86 వేల 041 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలన్నారు. పీఎంఈజీపీ పథకము ద్వారా రుణము మంజూరు అయిన యూనిట్లకు, రుణము మంజూరులో జాప్యము లేకుండా చేయాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం కింద లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎల్డిఎంను ఆదేశించారు. విశ్వకర్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను అధికారులు గుర్తించాలని, వారికి శిక్షణ మరియు రుణము మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు. బనానా ఫైబర్ తో బ్యాగులు, టోపీలు తయారు చేయొచ్చని, ఇందుకు సంబంధించి ఎస్హెచ్జి మెంబర్లకు, రైతులకు పీఎంఈజిపిలో రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని, ఈ విషయమై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మనమిత్ర వాట్సాప్ సర్వీసులో 13 సర్వీసులను పరిశ్రమల శాఖకు సంబంధించి ఏపీఐఐసీకి ఇవ్వడం జరిగిందని, ఆయా సర్వీసులకు సంబంధించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయగా, ఈ విషయమై అందరికీ అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రెన్యూ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, హరిట్ అమృత్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, సేల్స్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, సోషల్



వెల్ఫేర్ డిడి రాధిక, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోనీ, డ్రగ్స్ ఏడి రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సారయ్య, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, ఏపీకెవి అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణయ్య, అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, పలువురు మెంబర్లు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి జనసేనలోకి వలసలు

- 35 కుటుంబాలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కొఠారు ఆదిశేషు

**దెందులూరు.మే 23 నవభూమి** దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం పోతునూరు గ్రామం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 35 కుటుంబాలు పండూరి దుర్గాప్రసాదు ఆద్వర్యంలో కొఠారు ఆదిశేషు సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు జనసేన పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్క జనసేన కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి ఇబ్బందులు వచ్చిన తనను కలవవచ్చునని కొఠారు ఆదిశేషు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని దెందులూరు జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు అన్నారు. ఈ సందర్భంగా పోతునూరు గ్రామానికి సంబంధించి జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. దాకారపు సత్యనారాయణ, భాయి లవరాజు, సంధక అప్పారావు, దోనేపూడి రాంబాబు, అంబళ్ళ ప్రసాద్, వీర రమణ, కామిరెడ్డి జయప్రకాష్, అబురు యశ్వంత్ కుమార్ , దుంపలపల్లి యాకో, అబురు పెద్దిరాజు, వీరవల్లి అజయ్, కలవకొల్లు తిరుపతిరావు, గుబ్బల బాలు, పాలవలస లక్ష్మణరావు, ముద్దాడ రాంబాబు, కండుబోతు నంద, పండూరి ఏసుబాబు, గుంటా రామకృష్ణ, లచ్చిబోతు దుర్గారావు, కడగళ్ల దుర్గారావు, మచ్చ వాసుదేవరా, తామరపల్లి జమ్మయ్య, పాకపాటి శ్రీనివాసరావు, నౌడూరి జనార్ధన్, బెండ వెంకటేశ్వరరావు, మెరిగి చిట్టిబాబు, బోదూల గంగరాజు తదితరులు జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు కొఠారు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం



**అమలాపురం .మే23. (నవభూమిప్రతినిధి)** ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పారదర్శకత తో సత్వర పరిష్కారం చేపడతాన ని. అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం లో శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజల సమస్యలకు సరైన పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం మార్గం చూపేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తానన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలనుండి నేరుగా వినతులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు.సమస్యలను బట్టి వాటి పరిష్కార సమయం ఉంటుందని అన్నారు.ప్రజలు ఇచ్చిన సమస్యల వినతులు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఆనందరావు తెలిపారు.

# ఏలూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి



**దెందులూరు మే 23 నవభూమి** ఏలూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారికి కలపర్రు టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గారపాటి రామసీత , పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి, దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు తెలుగు యువత నాయకులు కార్యకర్తలు సహా పలువురు ప్రజాప్రతినిధులు, దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు.

# సొంత నిధులతో వంతెన నిర్మాణం

## ఎమ్మెల్యే వేగేసేన జన్మదిన సందర్భంగా ప్రారంభం

**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గం వేగేశన నరేంద్ర వర్మ మరొక్క సారి వారి గొప్ప మనసు చాటుకున్నారు బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీ సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో గతం లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పర్యటించినప్పుడు గ్రామస్తులు నరేంద్ర వర్మ గ్రామంలో సమస్యలను తెలియచేస్తూ ప్రధాన సమస్యగా ఉన్న వెస్ట్ మండలం లోని ఛానల్ మీద బ్రిడ్జి నిర్మించాలని కోరగా ఆనాడు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే తప్పకుండ వంతెన నిర్మాణం చెప్పడతాము అని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పి4 కార్యక్రమంలో భాగంగా నేడు సొంత నిధులు తో సుబ్బారెడ్డి పాలెం గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం వంతెన ఏర్పాటు చేశారు. ఈ వంతెన ఏర్పాటు తో పడమర బాపట్ల పంచాయతీల్లో డంపింగ్ యార్డ్ కి ఎటువంటి సౌకర్యం లేనందువలన ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా డంపింగ్ యార్డ్ కి సుఖమయం అయినది మరియు గతం లో గ్రామస్తులు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా నేడు వారి ఇబ్బందులు అన్ని తిరిపోయాయి అదే విధంగా ఈ వంతెన ఏర్పాటు ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు 35 సంవత్సరాల కల నెరవేర్చిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.







నవభూమి

www.navabhoomi.in

7

హైదరాబాద్

గురువారం

24 మే 2025




# కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌ల సమస్యలు పరిష్కరించండి

**బాపట్ల – నవభూమి :** కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ల సమస్యలు పరిష్కారించాలని ఏ ఐ టీ యు సీ జిల్లా కార్యదర్శి సింగరకొండ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం 6 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సి.హెచ్.ఓ.లను రెగ్యూలర్ చేయాలన్నారు.జిల్లా ప్రధాన కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆఫీసు వద్ద 23 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కి మద్దతుగా ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ జరగాలని పని అధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలన్నారు.ఈ పి ఎఫ్ ఒ పునరుద్ధరించి క్లినిక్ ల అద్దె బకాయిలను వెంటనే చెల్లించి క్రమబద్ధీకరించాలన్నారు.నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని ఎఫ్ ఆర్ ఎస్ నుంచి సి హెచ్ ఒ లకు మినహాయింపు నివ్వాలన్నారు. హెచ్ ఆర్ పాలసి ప్రకారం ఇంక్రిమెంట్, ట్రాన్సఫర్, ఎక్స్ గ్రేషియా, పితృత్వ సెలవలు మొదలగున్నవి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ప్రతాప్,త్రినయని,ఎస్ ఎన్.రాజు,రాజా కృపానిధి, మాధురి,రత్న కుమారి,జోసెఫ్, ప్రవీణ్ కుమార్,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మామిడిబత్తుల అశోక్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు రవి దోనిపూడి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి: ఎమ్మెల్యే దేవ





**అమలాపురం. మే23 నవభూమి .** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి లో అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రోగులతో మమేకమై మంచిగా మెలగాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఇక్కడ పూర్తిస్థాయిలో గైనకాలజిస్ట్ అవసరం ఉందని త్వరలో ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తానని అదేవిధంగా డయాలసిస్ సెంటర్ నందు ఇప్పుడు ఉన్న ఐదు యూనిట్లకు అదనంగా మరొక మూడు యూనిట్లు త్వరలో ఏర్పాటు చేస్తానని అన్నారు.. ఆయన వెంట వైద్య సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 100 మందికి ఉచిత వైద్య పరీక్షలు



**మామిడికుదురు మే23. నవభూమి.** పెదపట్లంక గిడుగు వారి పాలెం లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు హైదరాబాదుకు చెందిన యూనివర్సల్ లైఫ్ స్టైల్ ఆసుపత్రి కి చెందిన మురళీధర్ కాదా లక్ష్మీ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేశారు కిడ్నీ లివర్ గుండె. పొట్ట ఊపిరితిత్తులు కు సంబంధించిన పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఆరోగ్య సంరక్షణతీసుకోవలసిన జాగ్రత్తలపై వారు అవగాహన కల్పించారు సర్పంచ్ సుందరనీడు చిన్ని. ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య .మాజీ సర్పంచ్ మామిడి శెట్టి శివరామకృష్ణ . గిడుగు రామారావు ఈ వైద్య శిబిరంలో సేవలందించారు.

## నర్సరీని సందర్శించిన ఎంపీడీఓ శ్రీనివాసరావు



**బాపట్ల – నవభూమి :** కర్లపాలెం మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామ పరిధిలోని తుమ్మలపల్లి బ్రాంచి కాల్వ పక్కన ఉన్న నర్సరీని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు సందర్శించి పరిశీలించారు.వర్షా కాలం అయిన జూన్ ,జులై నెలలో ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు,రైతులు,పాఠశాలలు వద్ద నాటేందుకు సుమారు 25 రకాల చెందిన 75000 మొక్కలు సిద్ధం అవుతున్నాయని ఎంపీడీఓ తెలిపారు.

## కొరిశపాడులో యోగా దినోత్సవానికి రిజిస్ట్రేషన్లు ప్రారంభం



**కొరిశపాడు, మే 23 (నవభూమి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న కొరిశపాడు మండలంలో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తి గల ప్రజలు తమ పేర్లను గ్రామ సచివాలయాల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎంపీడీవో రాజ్యలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ యోగా కార్యక్రమంలో పాల్గొనే వారికి రెండు ప్రధాన ఆప్షన్లు అందుబాటులో ఉంటాయని ఎంపీడీవో వివరించారు. దరఖాస్తుదారులు ప్రధానమంత్రి పాల్గొనే ముఖ్య కార్యక్రమంలో నేరుగా యోగాలో పాల్గొనడం లేదా తమ గ్రామ సచివాలయాల వద్ద ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొనడం అనే ఈ రెండు ఎంపికల నుండి తమకు నచ్చిన దానిని ఎంచుకోవచ్చు. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ విజృంభిస్తున్న దృష్ట్యా, ఈ కార్యక్రమానికి సంబంధించిన పూర్తి ప్రణాళికను త్వరలోనే తెలియజేస్తామని రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే, యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గలవారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యోగా దినోత్సవంలో పాలుపంచుకోవాలని ఎంపీడీవో రాజ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు.

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను

# ఘనంగా సన్మానించిన రేషన్ డీలర్లు





**దెందులూరు మే 23 నవభూమి** లి"పాలనపై అవగాహన లేని గత వైసిపి పాలకుల వల్ల వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి – తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను గాడిన పెట్టడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాం – ప్రజలకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా రేషన్ సరుకులు సరఫరా అమలు చేయాలి:" రేషన్ డీలర్లకు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచన దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన దెందులూరు మండలంలోని రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు – కూటమి ప్రభుత్వం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన డీలర్లు – క్యాంపు కార్యాలయంలో మిఠాయిలు పంపిణీ చేసిన దెందులూరు రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు: గత వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన రేషన్ పంపిణీ వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు.దెందులూరు మండలం పరిధిలోని రేషన్ డీలర్ల అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఉదయం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా రేషన్ వాహనాలను ప్రక్రియను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఎంతో అభినందనీయమని గతంలో వైసిపి చేపట్టిన రేషన్ పంపిణీ వాహనాల విధానం వల్ల డీలర్ల వ్యవస్థ నిర్వీర్యం అయిందని, వాహనాలు వచ్చిన సమయంలో ఇంటి వద్ద లేని ప్రజలు రేషన్ తీసుకునే విషయంలో తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు అని అన్నారు. తిరిగి రేషన్ డీలర్ల వ్యవస్థను బలోపేతం చేసే దిశగా , రేషన్ పంపిణీ వ్యవస్థలో నిరుపయోగంగా మిగిలిన రేషన్ వాహనాల ప్రక్రియను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా రేషన్ డీలర్ల ప్రతినిధులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ "రేషన్ పంపిణీ వ్యవస్థ పేద బడుగు బలహీన వర్గాల జీవన విధానంలో ఎంతో ఆవశ్యకత కలిగిన అంశమని , ప్రభుత్వం అందించే రేషన్ సరుకులను కార్డు లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవినీతి అక్రమాలకు విమర్శలకు తావు లేకుండా ప్రజలకు చేరవేసే విధంగా రేషన్ డీలర్లు కృషి చేయాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో పాలనపై కనీస అవగాహన లేని వ్యక్తులు ప్రభుత్వ పదవులు నిర్వహించడం వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థతో పాటు రాష్ట్రంలోని అనేక వ్యవస్థలు గాడి తప్పయని , తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవస్థలను తిరిగి బలోపేతం చేసే విధంగా వైసిపి చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పయనింప చేయడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.. రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షు తలారి రామకృష్ణ, బాలిన నాగు, కొత్తపల్లి రాము, బాలిన ప్రసాద్, దెందులూరు నాని పలువురు రేషన్ డీలర్లు ఉన్నారు

# అంటు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం





**దెందులూరు–నవభూమి:** అపరిశుభ్ర పరిసరాలే అంటువ్యాధులకు ఆలవాలమని కాబట్టి ప్రజల పరిసరాల పరిశుభ్రత పాటించి అంటువ్యాధులకు దూరంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి పిఎస్ ప్రసాద్ సూచించారు. స్థానిక ఏలూరు లంబాడిపేట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారి డాక్టర్ ట్వింకిల్ ఆధ్వర్యంలో లంబాడి పేట లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లో పాల్గొని అక్కడ ప్రజలతో మాట్లాడుతూ ఒక చిన్న కాటు ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చేసే చిన్న కీటకం దోమ అని దోమను ప్రధాన శత్రువుగా భావించి దోమల నిర్మూలల్లో ప్రజలు భాగస్వామి కావాలని అవగాహన కల్పిస్తూ మనకు ఎక్కువగా హాని చేసే కీటకాలలో దోమ ఒకటని, దోమకాటు మనకు కనిపించదని, అందువల్లే దోమ పుట్టకుండా చేయాలని సూచించారు మనకి ఎక్కువగా హాని చేసే దోమలైన డెంగ్యూ దోమ, మలేరియా దోమ మన గృహాల్లో ఉండే మంచి నీటి నిల్వ ప్రాంతాలలో డ్రమ్ములు,నీళ్ల తొట్టెలు, ట్యాంకులు, పూలకుండలు రుబ్బురోలు, ఫ్లవర్ వాసులు, ఫ్రిజ్ వెనుక బాక్స్,ఎయిర్ కూలర్స్ పల్లపు మంచినీటి నిల్వ ప్రాంతాలు, స్విమ్మింగ్ పూల్స్ మొదలుగు ప్రాంతాలు లో వృద్ధి చెందుతాయి కాబట్టి ప్రతి ఒక్కరు, ప్రతి శుక్రవారం పొడి వారంగా డ్రై డే గా పాటించాలని సూచించారు అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు మాట్లాడుతూ , జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించాలని, డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో 63 రకాల రక్త మరియు మూత్ర పరీక్షలు నిర్వహిస్తారని కాబట్టి ప్రభుత్వాసుపత్రి సేవలు ప్రజలు వినియోగించుకోవాలని, ప్రజలు వే సవికాలంలో వడదెబ్బకు గురైయ్యే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ఎక్కువగా ద్రవ పదార్థాలు తాగాలని సూచించారు, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ట్వింకిల్ మాట్లాడుతూ ఎక్కువగా శీతల పానీయాలు కూల్ డ్రింక్స్ తాగరాదని, బయట ఆహార పదార్థాలు విసర్జించాలని జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వైద్యాధికారిని సంప్రదించలని సూచించారు, అక్కడ అన్ని మందులు అన్ని పరీక్షలు ఉచితంగా అందజేస్తారని సూచించారు అనంతరం మలేరియా అధికారి ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు తగు సూచనలు చేసి కరపత్రాలు పంపిణీ చేసి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమల్లేశ్వరరావు,మేల్ హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు

### ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

# వివిధ యాక్టివిటీలను చేపట్టాలి



**అనంతపురం, మే 23 : నవభూమి** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో వివిధ యాక్టివిటీలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2025పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం – 2025 యొక్క థీమ్ "ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అని, ఇందుకు సంబంధించి మే 22వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు ప్రతిరోజు వివిధ కార్యాచరణను చేపట్టాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని అమలు చేయాలని, కార్యాచరణకు సంబంధించిన క్యాలెండర్ ను తయారు చేయాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం మండల, గ్రామస్థాయిలో మానవహారాలు, ర్యాలీలు నిర్వహించాలని, 24వతేదీన గ్రామ పంచాయతీ స్థాయిలో అవగాహన సమావేశం, ర్యాలీలు ఏర్పాటు చేయాలని, 25వ తేదీన వ్యర్థాల విభజన, ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయాలు మొదలైన వాటిపై మైక్ ల ద్వారా, సోషల్ మీడియా మొదలైన వాటి ద్వారా ప్రచారం, 26న ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంపై క్రియేటివ్ వీడియోల విజయ కథనాల ప్రదర్శన, 27న ఇంటింటికి అవగాహన, 28న పార్క్/ఆరాధన స్థలం/రైల్వే ట్రాక్/బస్టాండ్/మార్కెట్/ వాటర్ బాడీలు మొదలైన కనీసం ఒక గుర్తించబడిన ప్రదేశంలో డ్రైవ్‌ను క్లీన్ అప్ చేయడం చేయాలని, 29న ప్లాస్టిక్ వ్యర్థాలను సేల్, 30న పబ్లిక్ ప్లేస్‌లో ప్రత్యామ్నాయాల ప్రదర్శన, 31న పోటీలను నిర్వహించడం చేయాలన్నారు. అలాగే జూన్ 1వ తేదీన ఇంటింటికి అవగాహన, 2న వ్యర్థాల నుండి కళాత్మక ఉత్పత్తుల తయారీ, 3వ తేదీన అధికారులు, యువకులు, పిల్లలు, ఎన్జిఓలు, గ్రామస్థులు మొదలైన వారితో కూడిన ర్యాలీ/మారథాన్/సైక్లోథాన్ నిర్వహణ, 4వ తేదీన స్ట్రీట్ ప్లేస్/డిస్ప్లే సక్సెస్ స్టోరీస్/రీల్స్/యూత్ ద్వారా షార్ట్ ఫిల్మ్‌ల సంప్రదింపులు, 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు, ప్రశంసలు %ಽ% బహుమతి పంపిణీ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, రేంజ్ అటవీ అధికారి శ్రీనివాసులు, పంచాయతీరాజ్ డిఎల్పిఓ విజయ్ కుమార్, డిపిఆర్సి రిసోర్స్ పర్సన్ మాధవి, కోఆర్డినేటర్ అనంత, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.



## ప్రధాన డ్రైనేజీ పూడికలను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్






**బాపట్ల – నవభూమి :** శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల ప్రకారం మచ్చావారి పాలెం దగ్గర జరుగుచున్న పురపాలక సంఘ ప్రధాన డ్రైనేజీ పూడిక తీత పనులను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. పట్టణంలోని అన్ని ప్రధాన డ్రైనేజీ పూడికలను త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా మునిసిపల్ ఇంజనీరు వారిని శానిటరీ ఇన్స్పెక్టర్ వారిని ఆదేశించారు.

## టిడిపి పట్టణ అధ్యక్షులుగా చంద్రారెడ్డి ఎంపిక పట్ల హర్షం



**ఆత్మకూరు నవభూమి మే 23** తెలుగు దేశం పార్టీ ఆత్మకూరు మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షులుగా చంద్రారెడ్డి నీ మరోసారి ఎంపిక చేయడం పట్ల ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి కి చంద్రారెడ్డి కృత్ఞతలు తెలిపారు. హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకత్వం నన్ను ఆత్మకూరు మునిసిపాలిటీ కన్వీనర్‌గా నియమించడం నాకు గర్వకారణం గా ఉందన్నారు. నా పై నమ్మకాన్ని ఉంచిన మా పార్టీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.. పార్టీ ఆవిర్భావం కోసం నిజాయితీగా, నిబద్ధతతో పనిచేయడమే నా ధ్యేయం అన్నారు.దీనికి సహకరించిన ఆత్మకూరు మున్సిపాలిటీ లోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అభిమానులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. చంద్రారెడ్డికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల ఆ పార్టీ నాయకులు పిడికిడి వెంకటేశ్వర నాయుడు పలువురు కౌన్సిలర్లు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో బాపట్ల వాసులు మృతి చెందడం బాధాకరం

### బాపట్ల ఎమ్మెల్య నరేంద్ర వర్మ

**బాపట్ల – నవభూమి :** శుక్రవారం ఉదయం ప్రకాశం జిల్లా కొమరవోలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపట్ల మండలం స్టూవర్టుపురం గ్రామానికి చెందిన ఆరుగురు మరణించడం,మరో ఇద్దరు గాయపడడం చాలా బాధాకరంమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.చనిపోయిన వారి మృతికి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడుని ప్రారిస్తూనన్ని ఆయన తెలిపారు.

## ఏలూరు జిల్లాకు అచ్చెన్నాయుడు రాక

**దెందులూరు మే 23 నవభూమి** ఏలూరు జిల్లా కు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు కి కలపర్రు టోల్ ప్లాజా వద్ద ఘన స్వాగతం పలికిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్, దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు,బోడేటి మోహన్ బాబు,గుత్తా అనిల్, కొనకళ్ళ శివమణి గౌడ్,మోరు శ్రావణి, యలమర్తి శీను బాబు,సహా పలువురు ప్రజాప్రతినిధులు, దెందులూరు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు.





నవభూమి
www.navabhoomi.in
8 హైదరాబాద్ గురువారం 24 । మే 2025

# విద్యుత్ కాటా సీలుకు రూ.400 అదనంగా ఇవ్వాల్సిందే!



**పలాస, – నవభూమి :**కాశీబుగ్గ సబ్‌డివిజన్‌లో మొత్తం 14 మండలాలు. వేలాది మంది ట్రేడర్లు. వారి వద్ద ఉన్న ధర్మకాటా(విద్యుత్ తూకం)కు కొత్తగా సీలు వేయాలంటే చలానా కన్నా రూ.400 అదనంగా ఇచ్చుకోవాల్సిందే. ఇదీ కాశీబుగ్గలో తూనికలు కొలతలశాఖ అధికారి టి.శ్రీధర్ అవినీతి భాగోతం. ఓ వ్యాపారి ముందుకు వచ్చి ఆయన అవినీతిపై ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో శ్రీకాకుళం డీఎస్పీ రమణమూర్తి తన సిబ్బందితో గురువారం సాయంత్రం దాడులు చేయగా.. రూ.1.78 లక్షల అవినీతి సొమ్ముతో ఆ అధికారిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. కాశీబుగ్గ తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీధర్ వ్యాపారుల నుంచి రూ.లక్షల్లో డబ్బులు వసూలు చేయడమే కాకుండా వారిని ఏళ్లతరబడి అనుమతి పత్రాలు ఇచ్చేందుకు తిప్పుతున్నారు. కాశీబుగ్గ సబ్‌డివిజన్ పరిధిలో పాతపట్నం, నరసన్నపేట, ఇచ్ఛాపురం తదితర 14 మండలాలు ఉన్నాయి. వేలాది మంది వ్యాపారులు ఇక్కడి కార్యాలయంలో విద్యుత్ కాటాలకు ఏటా కొత్తగా సీళ్లు వేసి వ్యాపారాలు చేయాలి. దీనికోసం ప్రభుత్వం ఒక్కో కాటాకు రూ.300 చొప్పున రుసుం వసూలు చేస్తుంది. తూనికల కొలతలశాఖ అధికారులు సీళ్లు వేసి వ్యాపారులకు నిరభ్యంతర పత్రాలు ఇవ్వాలి. కాగా.. స్థానిక తూనికల కొలతల అధికారి శ్రీధర్ మాత్రం ప్రభుత్వం నిర్ధేశించిన ధరతో పాటు అదనంగా ఒక్కో కాటాకు రూ.400 డిమాండ్ చేశారు.

## జనసేన కార్యకర్తలకు కిట్లు పంపిణీ

### జనసేన కార్యకర్తలకు ఎల్లవేళలా తోడుగా ఉంటాం

### జనసేన మర్రిపాడు ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు సునీల్ యాదవ్



**మర్రిపాడు (నవభూమి )న్యూస్** క్రియా కార్యక్రమం ద్వార రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ అధేశాల మేరకు మర్రిపాడు మండలం జనసేన ప్రధాన డప్పు కొట్టు సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో కంప సముద్రం పంచాయతీలో జనసేన కార్యకర్తలకి కిట్లు ఆయన చేతుల మీదగా పంపిన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నమ్ముకున్న కార్యకర్తలకి అండగా ఉంటామని ఆయన అన్నారు కార్యక్రమం లో జనసేన సీనియర్ నాయకులు రాచపాలెం శ్రీనాథ్, ప్రసాద్, రమేష్,పొట్లదుర్తి గిరి బాబు జనసేన కార్యకర్తలు అభిమానులు తధితరులు పాల్గొన్నారు

## ప్రతి ఎస్టీలకు పిల్లలకు ఆధార్ తప్పనిసరి

### సచివాలయ సిబ్బంది ఆధార్ పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్



**మర్రిపాడు (నవభూమి )న్యూస్** మండల కేంద్రమైన మర్రిపాడు పలు గ్రామాలలో ఎస్టీలు సంబంధించి పిల్లలు ఎవరైనా ఉంటే తప్పనిసరిగా 26 నుంచి 31 తేదీ దాక ఆధార్ చేయించుకోవాలని ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సంబంధించి సచివాలయ సిబ్బంది ఎస్టీ పిల్లలు ఐదు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాలు వయస్సు పిల్లలను గుర్తించి సచివాలయ సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి ఎస్టీ పిల్లలను కచ్చితంగా ఆధార్ సెంటర్ తీసుకుపోయి ఆధార్ ప్రక్రియ వేయించాలని దీనిపైన సచివాల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మీడియా పరంగా తెలియజేశారు అంతేకాకుండా స్థానికంగా ఊర్లో ఉండేవాళ్ళు కాదు కాబట్టి సచివాలయం సచివాలయ సిబ్బంది దగ్గరుండి ఆధార్ చేయించే బాధ్యత మనం తీసుకోవాలని ఆయన కోరారు

## ఎమ్మెల్యే వేగేశనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాసరావు



**బాపట్ల – నవభూమి:** బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జన్మదినము సందర్భంగా వారికి మేధ కాలేజి డైరెక్టర్ గొర్ల శ్రీనివాసరావు అధ్యాపకులు మద్దిన సురేష్ బాబుశుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం



**బాపట్ల – నవభూమి :** బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు జన్మదినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం లో 156 మంది 156 యూనిట్లు రక్తం ఇవ్వడం జరిగింది అని బాపట్ల పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాల సూపర్నడెంట్ సిద్ధార్థ తెలిపారు.

## ఎమ్మెల్యే వేగేశనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

**బాపట్ల – నవ భూమి :** బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మందపాటి ఆంధ్రేయ, అదే వంశి, అయినంపూడి శాలెం రాజు, సోమయ్య, చేజర్ల సతీష్, వెంకట్రావు, అశోకు, అల్లా బక్షి తదితరులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




### జిల్లాలో రేషన్ డీలర్లు దుకాణాల ద్వారా నిత్యవసరాలు పంపిణీకి

# సన్నద్ధం కావాలి: జెసి నిశాంతి



**అమలాపురం మే 23:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని పునః ప్రారంభించి కార్డుదారులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు సన్నద్ధం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి డీలర్లను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఎల్పిజి , మరియు రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి డీలర్ల ద్వారా రేషన్ సరఫరా, దీపం-2 సిలిండర్ ఖరీదు ముందస్తుగానే ఆన్లైన్లో లబ్ధిదారులు ఖాతాకు జమ చేయడం, డెలివరీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె జూన్ ఒకటో తేదీన పండగ వాతావరణంలో రేషన్ షాపులను పునః ప్రారంభించాలన్నారు. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ అందరి సమన్వయంతో ఆదర్శంగా పని చేస్తుందన్నారు. రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని డీలర్లు ఒక సేవా కార్యక్రమంగా మానవసేవ మాధవ సేవగా భావించి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎల్పీజీ డీలర్లు డెలివరీ ఇబ్బంది ద్వారా ఆన్లైన్ చెల్లింపులు నిర్వహించి రసీదులు జారీ చేస్తూ ఆ మేరకే చార్జీలు వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని లబ్ధిదారుల నుండి అదనపు చార్జీలు అంతస్తులు పేరిట వసూలు చేస్తే చర్యలు గైకొనాలని, లబ్ధిదారుల నుండి ప్రభుత్వం ఆర్టిజిఎస్ ఐవిఆర్ఎస్ వ్యవస్థల ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణలో అధిక ధరలు పేరిట అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ప్రస్తుతం గ్రామ సచివాలయం ద్వారా కొత్త రేషన్ కార్డులు జారీ, మార్పులు చేర్పులు సంబంధించి విధి విధానాలు అందుబాటులోకి వచ్చేయన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్పిజి సిలిండర్ ధరలు ముందుగానే లబ్ధిదారుల ఖాతాకు ఎప్పటికప్పుడు చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రక్రియలో సమస్యలు ఉత్పన్నమైనట్లయితే సిబ్బంది పూర్తిగా సహకరిస్తారన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్ల పైబడి వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని, పంపిణీలో డీలర్లు అత్యంత పారదర్శకత పాటించాలని రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు డీఎస్ఓ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ ప్రక్రియలో కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేసేందుకు పూర్తి స్థాయిలో ఈ నెలాఖరు నాటికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థపై కార్డుదారులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు పౌర సేవలు అందించాలన్నారు. ప్రజాప్రతినిధులు రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఇందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన విధంగా స్టాక్ ను నిర్వహించడం, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన తూనికలు కొలతలతో కచ్చితత్వంతో నాణ్యమైన సరుకులు పంపిణీ చేయడం, కార్డుదారునికి ఈ-పోస్ రిసీట్ అందించడం వంటివి చేయాలన్నారు. ధరలు, స్టాక్ బోర్డులను సరైన విధంగా చౌక ధరల దుకాణాల ముందుభాగ%శీ%లో స్పష్టంగా కనబడేలా ప్రదర్శించాలన్నారు. ఏదైనా సాంకేతిక సహకారం కావాలంటే టీమ్ లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవల విషయంలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, నేరుగా రేషన్ కార్డుదారుల నుంచి అభిప్రాయాలు తీసుకొని, ఎప్పటికప్పుడు విశ్లేషించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో నిబద్ధతతో రేషన్ దుకాణాలు కార్డు దారులకు సేవలందించాలని, లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసేలా సరుకులు పంపిణీ విధానాన్ని అమలుచేయాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన రేషన్ డీలర్ల పై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కుమారి ఎం బాల సరస్వతి, ఎల్పీజీ డీలర్ల ప్రతినిధి త్రినాథ్, రేషన్ డీలర్ల ప్రతినిధి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే విధంగా మాట్లాడవద్దు: వసీం




**అనంతపురం మే 23 నవభూమి** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి గురించి మాట్లాడితే మేయర్ వసీం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి నేతలు మధుసుధన్ గౌడ్, రాయల్ మధు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ వసీం చేసిన వ్యాఖ్యల మీద అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయంలో వారు మీడియా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ జనబలం బాబా మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి మీ హయాంలో జరిగిన అవినీతి గురించి మాత్రమే ప్రశ్నించారని ఆయన మైనార్టీల గురించి ఎక్కడా మాట్లాడలేదన్నారు. కానీ మిమ్మల్ని ప్రశ్నిస్తే మైనార్టీలను కించపరిచినట్లుగా మాట్లాడటం సరైంది కాదన్నారు. నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి గురించి ఎన్నోసార్లు కౌన్సిల్ సమావేశంలోనే వైసిపి కార్పొరేటర్ల ప్రశ్నించిన విషయాన్ని మర్చిపోయారా అంటూ నిలదీశారు. చిన్న చిన్న వాహనాలకు మరమ్మతులు కూడా చేయలేని మీరు కోట్ల రూపాయలు వాహనాలు కొనుగోలు చేశారా అంటూ ప్రశ్నించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతోనే 2.05 కోట్ల రూపాయలతో వాహనాలు కొనుగోలు చేశారని బాబా స్పష్టం చేశారు. ఉన్నత చదువులు చదువుకొని కోటు వేసుకుని విదేశాల్లో తిరగడం కాదని... వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలంటా చురకలంటించారు. మరోసారి నోరు జారితే ఊరుకునేది లేదనే వ్యాఖ్యలు ఏం సందేశాన్ని ఇస్తున్నాయని వారు ప్రశ్నించారు. ఎంపీపీ కాకముందు నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారని ఆయన రాజకీయ అనుభవం గురించి మాట్లాడే స్థాయి మీకు లేదన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి గారు కేవలం 48 రోజుల్లో వచ్చి నాలుగు దశాబ్దాలు చరిత్ర ఉన్న వారిని కూడా ఇంటికి పంపారన్నారు. 23 వేల మెజారిటీతో విజయం సాధించారంటే దగ్గుపాటి రాజకీయ చతురత ఎలాంటిదో తెలుసుకోవచ్చు అన్నారు. సొంత పార్టీలోనే ఆయన్ని ఎదగనివ్వకుండా చేయాలని చూసినా ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని ఎమ్మెల్యే అయ్యారన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న నగరపాలక సంస్థను ఆయన గాడిలో పెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కేవలం మీరు డంపింగ్ యార్డ్ లో చేసిన అవినీతి గురించి మాత్రమే ఆయన మాట్లాడారని ఇంకా చాలా వాటిల్లో అవినీతి జరిగిందని మీ సొంత కార్పొరేటర్లు చెప్పిన విషయాలు గుర్తు లేదా అంటూ నిలదీశారు. మీ అవినీతి గురించి మాట్లాడితే మైనారిటీ సమాజానికి ఆపాదిస్తున్నారంటే మీరు ఎలాంటి రాజకీయాలు చేస్తున్నారో అర్థమవుతున్నాయన్నారు. అంతే కాకుండా టిడిపి నాయకులను కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మేయర్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. మీరు ఎలాంటి అవినీతి చేయకపోతే నిజాయితీ నిరూపించుకోవాలని వారు సూచించారు.

# రైవాడకు పొంచి ఉన్న ప్రమాదం

**మాడుగుల మే 23 నవభూమి** రైవాడ ప్రాజెక్టుకు ప్రమాదం పోంచి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు.శుక్రవారం రైవాడ గేట్లను పరిశీంచిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైవాడ ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారుగా ఐదు దశాబ్దాల కావస్తుందని తెలిపారు.గేట్లు పూర్తిగా శిదిల వ్యవస్తకు చేరుకోవడం స్పిల్వే స్పియర్లు బీటలు బారిపోవడం జరిగాయని తెలిపారు.దీని యెక్క ప్రమాదాన్ని ఇరిగేషన్ అదికారులు గుర్తించి నిపునులను తీసుకువచ్చి చూపించి పునర్నిర్మాణం కోరకు ప్రతి పాదనులు పంపించిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు అయిన లెదన్నారు. ప్రపంచబ్యాంకు నుంచి నిదులు తీసుకువచ్చి ప్రాజెక్టు అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వ ప్రకటించిన దీనికి అతి గతి లెదన్నారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లోని అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని దీనిని పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసారని తెలిపారు.యలమంచిలి రాంబిల్లి మునగపాక అచ్చుతాపురం కె కోటపాడు దేవరాపల్లి చోడవరం మండలాల్లో వేలాది ఎకారాలు భూములకు సాగునీరు అందిస్తుందని తెలిపారు.దీంతో పాటు ఐదున్నర లక్షలు మంది విశాఖ ప్రజల తాగునీరు అవసారాలు తీరుస్తందని తెలిపారు ఒకప్పుడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూర్తిగా ఉప యోగ పడిందని తెలిపారు వచ్చే వర్షా కాలానికి వరద నీరు వచ్చి చేరితే రీపేరులో ఉన్న గేట్లుకు ప్రమాదం ఎర్పడితె శారదా నది పరివాహక ప్రాంతం చుట్టు ప్రక్కల గ్రామాలు పట్టణ ప్రాంతం మొత్తం తుడిసి పెట్టుకు పోతాయని అన్నారు,ఇప్పటికే అనేక ప్రమాదాలు జరుగు తున్నాయని ప్రాణా నష్టం హస్తినష్టం జరగకముందే ప్రభుత్వ ప్రాజెక్టు అబివృద్ధి కి కావలసిన నిధులను మంజూరు చేయాలని రైవాడ వద్ద పోంచి ఉన్న ప్రమాదం నుండి కాపాడాలని కోరారు ,రైవాడ జలాశయం ఆధునికీకరణ పనులను రూ.336 కోట్లు అవసరం అవుతాయని జలవనరుల శాఖ జిల్లా అధికారులు నివేదిక రూపొందించి.దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారని.అధునికరణలో భాగంగా ఎర్త్ డ్యామ్, స్లూయిస్, సబ్వే, స్పిల్వే, గేట్లు ఆధునీకీకరణ, ఇతరత్రా పనులు చేస్తున్నట్లు చేబుతున్న బీటలు బారిన రైవాడ స్పిల్వేకు మరమ్మతులు చేయడం కన్నా కొత్త స్పిల్వే నిర్మించడం ఉత్త మమని జలవనరుల శాఖ ప్రతి పాదించించారని అయితే కాపర్ డ్యామ్ నిర్మించిన తరువాతే స్పిల్వే నిర్మించాలి. ఇందుకోసం ప్రస్తుత స్పిల్వే ఉంచాలా? తొలగించాలా? అన్నదాని పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అదికారులు చేబుతున్నారని తెలిపారు,కేంద్ర జలవనరులు సంఘం అమోదం తెలిపినట్లు కూటమి నాయకులు చేబుతున్న ఆర్థిక సంఘం అమోదం రావల్సి ఉందని అన్నారు,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పూర్తి స్థాయిలో నిదులు మంజూరు చేసి ప్రాజెక్టు ఆదుణికరణ చేపాట్టాలని లేకుంటే ప్రాజెక్టుకు తీవ్రమైన ప్రమాదం పోంచి ఉందని వెంకన్న తెలిపారు.



## రాష్ట్రంలో సమర్థమైన పాలనతో ఏపీ అభివృద్ధి వైపు పరుగులు



**అనంతపురం మే 23 నవభూమి** రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉండడం వల్లే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు ముందుకు నడుస్తోందని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటి అమలు చేసేలా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తెలియజేశారు.పలు వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పల్లె,శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బీడీపల్లి అభయాంజనేయ స్వామి దేవస్థానంలో పుల్లగుండ్ల ఉమాపతి నాయుడు కుమార్తె అశ్విని వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం సాయి ఆరామం లో ఓ వివాహ మహోత్సవానికి హాజరయ్యారు. ఓడిసి మండలం ఎద్దుల వాండ్ల పల్లి గ్రామంలో గంగాధర్ కుమారుడి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆగస్టులో మహిళలకు ఉచిత బస్ పథకాలను అమలు చేస్తామన్నారు, అన్నదాత సుఖీభవకు సంబంధించి ఇప్పటికే సంబంధిత రైతుల వివరాలు ఆయా మండల వ్యవసాయ శాఖ అధికారుల వద్ద సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి ఒక్కరికీ రూ.15వేలు అందిస్తామన్నారు. ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేల పింఛన్ రూ.4వేలకు పెంచామన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,వైసీపీ ప్రభుత్వంలో రైతులకు నష్టదాయకం కలిగించడానికి జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్టర్ ను రద్దు చేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో వెంకట రాజు అంతిమయాత్ర



**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా చీరాల పట్టణానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ 1924 కె.వెంకట రాజు, ఇంటెలిజెన్స్ విభాగం నందు విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం గుంటూరు నుండి చీరాలకు కారులో వస్తుండగా అర్థరాత్రి సమయంలో పెదనందిపాడు – పర్చూరు రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు. శుక్రవారం అయన స్వస్థలమైన చీరాల పట్టణంలోని స్థానిక స్మశాన వాటికలో వారి కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.ఇంటెలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ కె.వెంకట రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి. రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అతడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంకిత భావంతో విధులు నిర్వహించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. అతడి కుటుంబానికి పోలీస్ యంత్రాంగం అండగా ఉంటుందని తెలిపారు. ఇంటెలిజెన్స్ ఐజీ పి.హెచ్.డి. రామకృష్ణ కె.వెంకట రాజు పార్థివ దేహానికి పుష్పాంజలి సమర్పించి ఘన నివాళి అర్పించారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చినారు. పోలీస్ శాఖ నుండి మట్టి ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.
చీరాల డిఎస్పీ మొయిన్, రీజినల్ ఇంటిలిజెన్స్ ఆఫీసర్ వి.శ్రీరామ్, బాపట్ల ఇంటిలిజెన్స్ ఇన్స్పెక్టర్ జి.వి. నారాయణ, చీరాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది కె.వెంకట రాజు అంతిమయాత్రలో పాల్గొని స్థానిక స్మశాన వాటికలో కులాచారాల మేరకు పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు.







# నేడు నల్లబర్లి రైతుల సమస్యలపై రాష్ట్ర మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం

**మార్టూరు, మే 23 (నవభూమి)** నల్లబర్లి పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతోంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ నేడు రైతుల సమస్యల పరిష్కారానికి మార్టూరు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి రానున్నారు. మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఉదయం10 గంటలకు పర్చూరు నియోజకవర్గంలోని సురవరపల్లి సమీపంలో ఉన్న కోయ కోల్డ్ స్టోరేజ్ వద్ద చేరుకొని, పొగాకు పంట పొలాలను, నల్లబర్లీ పొగాకు మండెలను పరిశీలిస్తారు. అనంతరం11 గంటలకు మార్టూరు పట్టణ పరిధిలోని నాగరాజుపల్లి రోడ్డులో ఉన్న ఎం.ఎల్.ఎ.పి (మద్ది లక్ష్మయ్య ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్) కంపెనీని సందర్శించి, పొగాకు పరిశ్రమ, త్రెస్సింగ్, గ్రేడింగ్, ప్యాకింగ్ విధానాలను పరిశీలిస్తారు. ఆ తరువాత 11:40 గంటలకు ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయానికి చేరుకుని రైతులు, పొగాకు పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖి నిర్వహిస్తారు. ఈ సమావేశంలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కార్యాచరణపై కీలక నిర్ణయం తీసుకుని రైతుల సమస్యలకు తీర్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తారని ఎమ్మెల్యే ఏలూరి ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో గుంటూరులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో కంపెనీలు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం, క్షేత్రస్థాయిలో ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీ రావు పొగాకు పంటను పరిశీలించడం వంటి చర్యలు తీసుకున్నారు. రైతుల సమస్యలపై మంత్రుల సబ్ కమిటీ కూడా ఈ సమస్యపై చర్చించడం గమనార్హం.

## ఎమ్మెల్యే వేగేశనకు కాగిత నాగభూషణకుమారి శుభాకాంక్షలు




**బాపట్ల – నవభూమి :** బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు బాపట్ల మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణకుమారి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయంలో వేగేశనకు చిత్రపటాన్ని అందించి మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని కోరినట్లు తెలిపారు.

## అభివృద్ధే అజెండాగా..



**టెక్కలి, – నవభూమి :** ఎండలమల్లన్న కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం.. రావివలస గ్రామాన్ని అభివృద్ధి చేసేలా డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చర్యలు చేపట్టారు. ప్రజలతో మమేకమై.. వారి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'మన ఊరి కోసం మాటామంతీ' అనే స్క్రీన్ గ్రీవెన్స్ కార్యక్రమానికి సిక్కోలు నుంచే శ్రీకారం చుట్టారు. గురువారం టెక్కలి మండలం రావివలస గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించారు. టెక్కలిలోని భవానీ థియేటర్ వేదికగా రావివలస గ్రామస్థులతో మాట్లాడి.. వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి.. తక్షణమే పరిష్కరించేలా ఆదేశాలు జారీచేశారు. అలాగే ప్రజల అభ్యర్థన మేరకు రావివలసలో వివిధ అభివృద్ధి పనులకుగానూ సుమారు రూ.15కోట్లు మంజూరు చేయించారు. దీంతో రావివలస గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 'గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. రావివలసలో ఎండలమల్లికార్జున స్వామి ఆలయానికి టూరిజం, దేవదాయశాఖ ద్వారా అవసరమైన నిధులు మంజూరు చేద్దాం. గ్రామంలో గ్రంథాలయం, రోడ్లు, కాలువలు, క్రీడామైదానాలు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేద్దాం. ఉన్నతస్థాయిలో ఉన్న స్థానికులు ఊరిని మర్చిపోకూడదు. గ్రామాభివృద్ధికి కృషి చేయాలి. ఆడపిల్లలకు రక్షణ కవచంలా నిలవాలి. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి' అని తెలిపారు. పాఠశాల ప్రాంగణాల్లో ఆకతాయిలతో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కణితి కిరణ్‌కుమార్, పార్టీ శ్రేణులకు సూచించారు. ఎండల మల్లికార్జునస్వామిని తాను త్వరలో దర్శించుకుంటానని తెలిపారు.వైసీపీ పాలనలో కుంటుపడిన అభివృద్ధి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడింది. స్థానిక సంస్థల నిధులు ఇతర రంగాలకు మళ్లించారు. రాజ్యాంగ అధికారాన్ని తుంగలోకి తొక్కారు. స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులు, అధికారాల కోసం ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి అభినందనీయం. గిరిజన గూడేల నుంచి రహదారులు లేక డోలీతో ఆసుపత్రులకు వెళ్లే దుస్థితి. ఇది గుర్తించి అవసరమైన తారురోడ్లు వేశారు. ఇప్పటికే పల్లెపండుగ ద్వారా గ్రామాల అభివృద్ధి ప్రారంభించాం. రావివలసను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సి ఉంది. రూ.1,200కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం. ప్రకృతి వ్యవసాయాన్ని రెట్టింపు చేస్తామ'ని తెలిపారు.

## మీ త్యాగాలకు తగిన గుర్తింపు



**అమలాపురం, – నవభూమి :** గత నాలుగు దశాబ్దాల కాలం నుంచి తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా కష్టపడుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు అధిష్ఠానం సముచిత స్థానం కల్పిస్తుందని, ఎవరూ అధైర్యపడకుండా మొక్కవోని దీక్షతో పార్టీ నిర్మాణం కోసం కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కె.అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోని కాపు కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన జిల్లా మహానాడులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరై సుదీర్ఘంగా ప్రసంగించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుతో సహా పార్టీ శ్రేణులపై చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల బనాయింపు వంటి ఎన్నో సమస్యలు ఎదుర్కొని టీడీపీ కోసం ఎదురొడ్డి పోరాడిన పార్టీ శ్రేణుల త్యాగాలు ఎప్పటికీ వృథా పోవని పేర్కొన్నారు. చంద్రబాబుని జైలులో పెట్టి రాష్ట్రంలో మరో పార్టీ లేకుండా చేయాలనే జగన్‌పై ప్రజలు ఓటుతో చేసిన తిరుగుబాటు ఫలితంగా గడిచిన శాసనసభ ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీ స్థానాలతో ఎన్డీఏ కూటమి విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబా బు, ఉపముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పయనిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. వైసీపీ ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో రూ.10 లక్షల కోట్లను అప్పులుచేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, పేరు ప్రతిష్ఠలను దిగజార్చింది.

# మాతృ,శిశు మరణాలు అరికట్టాలి




**అనంతపురం మే 23 నవభూమి** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన ఏప్రిల్ మాసంలో జిల్లాలో జరిగిన 6 శిశు మరణాలు ,ఒక మాతృమరణము జరగగ ఈ మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ.... మాతృమరణాలు శిశు మరణాలు నివారించాలని , ముఖ్యంగా శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు ,ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు,గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు,ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. .రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు.ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా యుగంధర్ ,సర్వజన ఆసుపత్రి డా నవీన్ కుమార్ , డా శంకర్ నారాయణ ,డా సౌజన్య , డి యస్ వి రాజు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో
# మద్యం సేవించే వారిని ఉపేక్షించం



**బాపట్ల – నవభూమి :** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు గురువారం రాత్రి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి వల్ల అసాంఘిక చట్ట వ్యతిరేక ఘటనలు, నేరాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో ఉన్న వారు ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం, గొడవలు, దౌర్జన్యం, ఇతర పలు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆ సమయంలో చిన్న తగాదాలు కూడా తీవ్రమైన నేరాలుగా పరిణమించే అవకాశం ఉంటుందన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనలకు కూడా కారణమవుతున్నారన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లే ప్రజలకు.. పబ్లిక్ ప్రదేశాల్లో ఈ రకమైన ప్రవర్తన భయాందోళనలు కలిగించే అవకాశం ఉంటుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం ఒక చట్ట విరుద్ధ చర్య మాత్రమే కాదు, అది సమాజ శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. అందువల్ల ఇటువంటి చర్యల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. గత రాత్రి జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 51 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. వారిని సంబంధిత న్యాయ స్థానాలలో హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. 2025 జనవరి నుండి ఇప్పడి వరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 2550 మందిపై కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. బహిరంగ ప్రదేశాలలో అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడి లక్ష్యంతో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఇతర అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన యడల సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి, (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 100/112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.





# గిరిజన, దివ్యాంగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**బాపట్ల – నవభూమి :**శుక్రవారం, స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలోని గిరిజన, దివ్యాంగుల కొరకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన, దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వేటపాలెంలో 60 మంది యానాది కులానికి చెందిన వారికి ఆలస్యపు జనన ధ్రువీకరణ పత్రాలు జారీ చేసియున్నారని, ఆధార్ ఎన్రోల్మెంట్ కొరకు కావలసిన డోమి సెల్ ధ్రువీకరణ పత్రాలు కోరుతూ వచ్చిన ఫిర్యాదునకు ఆయన స్పందించి వెంటనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. అక్కయ్యపాలెం పంచాయతీలో 300 యానాదుల కుటుంబాలకు స్మశానం కొరకు స్థల సేకరణ చేసి నివేదిక అందించాలని వేటపాలెం తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కొరకు వారంలో 3 రోజులు( సోమ,మంగళ,బుధవారం) బాపట్ల జిల్లాలో విధులు నిర్వహించాలని సహాయ సంచాలకులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. వారి కొరకు స్థానిక కలెక్టరేట్ ఆవరణలో కార్యాలయమును ఏర్పాటు చేయడమైనది ఆయన అన్నారు. మిగిలిన 3 రోజులు ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహించుకోవలసినదిగా ఆయన ఎ.డి వికలాంగుల శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగుల కొరకు ఉన్నటువంటి 5% కోట అమలు జరుగుతుందో లేదో చూడాలని, అదేవిధంగా కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానంలో కూడా 5% ఉద్యోగ కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏడిని ఆదేశించారు. జిల్లాలో దివ్యాంగుల కొరకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో 5% షాపులు కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. 16 మంది ట్రాన్స్ జెండర్ లకు గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ ను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 42 వేల మంది ఉద్యోగులు ఉండగా ఇప్పటివరకు కేవలం 6 వేల మంది మాత్రమే రిజిస్ట్రేషన్ పూర్తి చేశారన్నారు. మిగిలిన వారందరూ వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. ప్రజల చేత కూడా రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా యోగా టీచర్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.ఎక్కువ మంది యోగాంధ్రలో పాల్గొనే విధంగా చూడాలని జిల్లా అధికారులను,తాసిల్దార్లను,ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పెంచన్లు పంపిణీ చేసిన తర్వాత మిగిలి మొత్తంను 5వ తేదీలోపు ప్రభుత్వానికి చలానా రూపంలో జమ చేయాలన్నారు. అలా జమ చేయని వారి వద్ద నుండి వడ్డీతో వసూలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రకాష్ రావు, సహాయ సంచాలకులు వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, ఇతర జిల్లా అధికారులు వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ అధికారులు,తాసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.









# పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ సేవలు

## బ్యాంక్ డైరెక్టర్ జేవీ సత్యనారాయణమూర్తి





**బాపట్ల – నవభూమి :** 110 సంవత్సరాలుగా పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ తన సేవలను కొనసాగిస్తూ ఖాతాదారుల మన్ననలు పొందుతూ సామాన్యుల బ్యాంకుగా పేరు గడిరచి లాభాలబాటలో పయనిస్తుందని బ్యాంక్ డైరెక్టర్ జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు.బాపట్ల బ్రాంచ్ సభ్యుల మహాసభ శు క్రవారం బ్రాంచి ఆవరణలో జరిగింది.బ్యాంక్ వైస్ చైర్మన్ ముదివర్తి రాఘవరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ సహకార వ్యవస్థలో సభ్యుల సర్వ పదములు అనే సైద్ధాంతిక విశ్వాసంతో విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ సభ్యులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.దేశ పురోభివృద్ధిలో సహకార బ్యాంకులు కీలకపాత్ర పోషిస్తున్నాయని,అటువంటి బ్యాంకులపై నిబంధనల పేరుతో రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలు విధించడం సరికాదన్నారు.వీటి ఫలితంగా సహకార బ్యాంకులు నిర్వీర్యమయ్యే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.జాతీయ బ్యాంకులతో సమానంగా సహకార బ్యాంకులు చూడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజల నుంచి డిపాజిట్లు సేకరించి వాటిని సామాన్య ప్రజలకు రుణాలు రూపంలో అందజేసి వాటి ద్వారా వచ్చే లాభాలను లాభాపేక్ష లేకుండా సభ్యులకే పంచుకున్న ఘనత విశాఖ బ్యాంకుకే దక్కుతుందని చెప్పారు.ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించడం సహకార రంగం ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు.వివిధ ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఖాతాదారులు పిల్లలకు నగదు ప్రోత్సాహం ఇస్తున్నట్లు గుర్తుచేశారు.సభ్యులు అనారోగ్యానికి గురైతే ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు.బ్యాంక్ డైరెక్టర్ నన్నపనేని అంజయ్య మాట్లాడుతూ ఒక్కరి కోసం అందరూ అందరి కోసం ప్రతిఒక్కరూ అనే సహకార సూత్రాన్ని త్రికరణ శుద్ధిగా నమ్మి ఆచరిస్తూ ప్రజల అవసరాలు,ఆకాంక్షలకు అనుగుణంగా విధివిధానాలను దేశ పురోభివృద్ధిలో కీలక పాత్ర రిజర్వ్ బ్యాంక్ ఆంక్షలతో సహకారం నిర్వీర్యం జాతీయ బ్యాంక్‌లతో సమానంగా చూడాలి డైరెక్టర్ జేవీ సత్యనారాయణమూర్తి రూపొందించుకుంటూ వేలాది మంది సభ్యులను భాగస్వాములను చేస్తూ విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ ముందుకెళు తుందన్నారు.సాధారణ ప్రజలు,చిరు వ్యాపారులు,స్వయం ఉపాధి,వృత్తిదారులకు రుణాలిస్తూ తోడ్పాటునందిస్తుందని తెలిపారు.ఖాతాదారులకు ఆన్లైన్ సేవలతో పాటు నెఫ్ట్, ఆర్టిజీఎస్ సేవలను అందిస్తున్నామని వివరించారు.రుణాల రికవరీ రేటు చాలా బాగుందన్నారు.సహకార బ్యాంక్ అభివృద్ధికి ఖాతాదారులు మరింత సహకారం అందించాలని కోరారు. తొలుత స్వర్గస్తులైన ఖాతాదారులు,డైరెక్టర్లు,బ్యాంకు సభ్యులకు సంతాపం తెలిపారు.బ్యాంక్ డైరెక్టర్ నన్నపనేని అంజయ్య,జోనల్ మేనేజర్ ఎన్.ఎస్.ఆర్. మూర్తి,బ్రాంచ్ మేనేజర్ ఏ.అర్జునరావు,ఖాతాదారులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# మహా పండుగ కాకినాడలో ఘనంగా టీడీపీ మినీ మహానాడు

**కాకినాడ, – నవభూమి :**ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి, ఇన్‌చార్జి మంత్రి పి.నారాయణ వెల్లడించారు. కాకినాడ గోదావరి కళాక్షేత్రంలో గురువారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అధ్యక్షతన కాకినాడ జిల్లా మినీమహానాడు నిర్వహించారు. ముం దుగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పార్టీకి వెన్నెముకగా నిలిచిన కార్యకర్తలను కాపాడుకుంటామన్నారు. పార్టీ ముఖ్యనేతలు కొందరు కార్యకర్తల గురించి కాస్త ఆవేదనగా మాట్లాడడంపై ఆయన స్పం దించారు.పార్టీ విజయానికి కృషి చేసిన వారందరికీ గుర్తింపు తీసుకువచ్చేలా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, లోకేశ్‌ల దృష్టికి తీసుకువెళతామన్నారు.2047 నాటికి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలిపేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ పాటించిన విధివిధానాలే నేటికీ పార్టీ మనుగడకు మూలం అన్నారు. పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేసిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. కార్యకర్తల ఉనికిని కాపాడాలని కోరారు. కాకినాడ జిల్లాలో పార్టీ పరిస్థితి అసలు బాగోలేదన్నారు. ఒకేపార్టీకి పదవులు కట్టబెట్టడం సరైన విధానం కాదని..ఒకే వ్యక్తికి రెండు పదవులు ఇవ్వడం కూడా భావ్యం కాదన్నారు. ఎంపీ సానా సతీష్‌బాబు మాట్లాడుతూ కాకినాడ జిల్లా అభివృద్ధికి, ఎస్ఈ జెడ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామన్నారు. ఎస్ఈజెడ్‌లో పెట్రోలియం కారిడార్‌పై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.కాకినాడలో 11 ఎకరాల్లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌ను 2500 బెడ్స్‌తో ఆధునీకరిస్తామన్నారు.

